# వంద సీట్లతో అధికారంలోకి బీఆర్ఎస్

■ అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం ■ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ■ రూ.2.10 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ


పీవీ నర్సింహరావు విగ్రహ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, నాయకులు


సోన్: చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టే వాగు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 8: రానున్న ఎన్నికల్లో 100కు పైగా సీట్లను గెలిచి మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ కాలనీలో రూ.2.10 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి ఆయన ఆదివారం భూమి పూజ చేశారు. వార్డు నంబర్ 10లో రూ.70లక్షలు, వార్డు 11 కి రూ.60 లక్షలు, వార్డు 12 కి రూ.40 లక్షలు, వార్డు 13 కి రూ.40 లక్షలతో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మల్ మున్సిపాల్టీకి రూ.75 కోట్ల నిధులు వచ్చాయని, వీటితో వార్డుల్లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి వెళ్లి ఓట్లడిగేందుకే జంకుతున్నారని అన్నారు. అభివృద్ధి చేసిన వారికే ప్రజలు పట్టం కట్టాలని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ గెలిపించాలని కోరారు. మంత్రిని కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. అనంతరం శాంతినగర్ క్రాస్ రోడ్డులో పీవీ నర్సింహరావు విగ్రహ ఏర్పాటు పనులను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. సోమవారం విగ్రహ ప్రారంభోత్సవాన్ని నిర్వహించుకోనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, పార్టీ పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము, ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు సంపంగి రవి, శ్రీకాంత్, తులసీ నర్సాగౌడ్ తదితరులున్నారు.

## పెన్షన్ మరింత పెంచుతాం..

■ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

సోన్, అక్టోబర్ 8: రానున్న రోజుల్లో పెన్షన్‌ను ముఖ్యమంత్రికి చెప్పి మరింత పెంచుతామని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్‌లోని రూ. 7.15 కోట్లతో కొత్తగా నిర్మించనున్న చెక్‌డ్యాం పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంగ్వాపేట్ గ్రామస్తుల చిరకాల కోరిక చెక్‌డ్యాం. మూడు కిలోమీటర్ల మేర నీరు నిల్వ ఉండడంతో పాటు 300 ఎకరాల ఆయకట్టు ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోతుందన్నారు. ఈ వంతెన పూర్తయితే వెంగ్వాపేట్ నుంచి కాల్వ, బీరవెల్లికి సులువుగా వెళ్లిపోవచ్చున్నారు. ఈ నదిపై ఇప్పటివరకు 12 చెక్‌డ్యాంలను నిర్మించినట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. అంతకుముందు లంగ్డాపూర్ గ్రామం వద్ద యువకులు మంత్రికి స్వాగతం పలికి అక్కడి నుంచి స్వర్ణ వాగు వరకు బైక్ ర్యాలీ తీశారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాట నమ్మితే మోసపోతామని మంత్రి అన్నారు. అక్కడ పింఛన్ ఎంతిస్తున్నారో తెలుసుకోవాలని పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్‌కే అవకాశమివ్వాలని కోరారు. అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్, నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కొప్పుల గంగయ్య, ఎంపీటీసీ దుర్కి సాయన్న, ఇరిగేషన్ ఎస్ ఈ సుశీల్ కుమార్, ఈఈ రామారావు, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజారెడ్డి, మాజీ మండల కన్వీనర్ ముత్యంరెడ్డి, వీడీసీ వైస్ చైర్మన్ గుడాల తిరుపతి, సభ్యులు చంద్రగౌడ్, నాయకులు సాద విజయ్‌శేఖర్, సాదు గంగన్న, నవీన్‌రెడ్డి, గాడి నాగభూషణ్, కర్రోల్ల చిన్నయ్య, ఆకుల రమేశ్, కొబ్బాయి రవి, కొప్పుల నర్సయ్య, పాల్గొన్నారు.


ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

## పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు

■ ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

■ జవులా(బీ)లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

తానూర్, అక్టోబర్ 8: గత పాలకుల హయాంలో పథకాలు అవినీతికి చిరునామాగా నిలిస్తే, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు పేదోడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండలంలోని జవులా(బీ) గ్రామంలో రూ 2.10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ, రూ. 16 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సింగన్‌గావ్ గ్రామంలో రూ .10 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు, మహాలక్ష్మి ఆలయానికి, కోలూర్‌తండాలో రూ.22 లక్షలతో మంజూరైన గ్రామ పంచాయతీ కొత్త భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రజల సమక్షంలో ప్రణాళికలు రూపొందిస్తూ పూర్తి పారదర్శకతతో పనులు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుందామని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు సాతప్ప పటేల్. సత్యనారాయణపటేల్, సురేశ్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జెల్లావార్ చంద్రకాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతరెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, మండల కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌రావుపటేల్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొదనపొల్లా చంద్రకాంత్‌యాదవ్, తానూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు తాడేవార్ విఠల్ జవులా(బి) ఎంపీటీసీ బసవేశ్వర్‌పటేల్, నందగావ్ సర్పంచ్ అబ్దుల్ ఘనీ, మొగిలి ఎంపీటీసీ సిరిమొల్లా లక్ష్మణ్, భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిగంబర్ పటేల్, హంగిర్గా సొసైటీ డైరెక్టర్ గజానంద్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, బండారె పోశెట్టి, మౌశాఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, అటల్ దేవిదాస్, బాలాజీ, భైంసా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివ్‌పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మతిన్, ఏఎన్ఎం కల్పన, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్ అంటేనే మోసం

■ వాళ్లు అధికారంలోకి వస్తే చీకట్లే

■ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

తాంసి, అక్టోబర్ 8: కాంగ్రెస్ అంటేనే మోసం. ఏండ్లకేండ్లు అధికారంలో ఉన్నా అభివృద్ధి చేయనోళ్లు.. ఇప్పుడు చేస్తరా..? మీరే ఆలోచించండి అంటూ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రజలకు సూచించారు. పొన్నారి గ్రామంలో ఆదివారం డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి సంకట మోచన హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపట్టగా బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అనిల్ జాదవ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు మనకు చీకటి రోజులేనని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని విమర్శించారు. నేనొక్కటే అడుగుతున్నా.. వాళ్లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు చేస్తున్నారా..? అంటూ ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టేందుకే ఇలాంటి హామీలు చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సాగుకు 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలో, 3 గంటలే ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు అధికారం, కుర్చీలు మాత్రమే కావాలని, ప్రజా సంక్షేమం, సమస్యలు వారికి అక్కర్లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్ అండె అశోక్, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, దేవేందర్, గడుగు గంగన్న, విలాస్, ఆనంద్, వెంకట రమణ, చంద్రన్న, ఎల్లన్న, సంజీవ్, పాల్గొన్నారు.

# విభజించే పార్టీలను తరిమికొట్టాలి

■ ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 8: విభజించి పాలించే పార్టీలను తరిమి కొట్టాలని, సర్వ మతాలు, అన్ని కుల సంఘాలను ఏకతాటిపై నడిపించే బీఆర్ఎస్‌నే ఆదరించాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. మున్నూరుకాపు సంఘం భవనం ఏర్పాటుకు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం మార్కండేయ ఆలయంలో షెడ్ల నిర్మాణంతోపాటు శ్మశానవాటికకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతకుముందు గ్రామస్తులు ఎమ్మెల్యే జోగు రామన్నకు డప్పు చప్పుళ్ల మధ్య మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామ స్వ రాజ్యం వచ్చిందని తెలిపారు. ప్రతి పల్లె, పట్టణం తన రూపురేఖలు మార్చుకుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, సర్పంచ్ గంగారాం, ఉప సర్పంచ్ జయంత్, అధికార ప్రతినిధి గంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు కుమ్ర రాజు, నగేశ్, నారాయణ పటేల్, కృష్ణయ్య, గంగారెడ్డి, సాజీదొద్దీన్ పాల్గొన్నారు.


జైనథ్: కరంజిలో మండపాల నిర్మాణానికి శిలాఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

### దేవాలయాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

జైనథ్, అక్టోబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకతీతంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. కరంజి గ్రామంలో రూ.40 లక్షలతో వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపం, రూ.50 లక్షల నిధులతో శ్రీరామ మందిరం కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ఆదివారం శిలఫలాకాన్ని ఆవిష్కరించారు. జామిని గ్రామంలో రూ.18 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచులు మోహన్, రతన్ రెడ్డి, పెందూర్ దేవన్న, తనాజీ, భరత్, జగన్నాథ్ పాల్గొన్నారు.

## అలసిపోయాం..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్ని రోజులుగా ఎండలు మండుతున్నాయి. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్ గూడ గ్రామంలో గొర్రెల మంద ఓ చెట్టు కింద సేద తీరుతున్న దృశ్యం ఆదివారం కనిపించింది. ఉదయం నుంచి మేత వేటలో ఉన్న మేకల మంద మధ్యాహ్నం చెట్టు కింద నీడ కనబడడంతో అక్కడ సేదతీరింది.

-ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, అక్టోబర్ 8

చెట్టు కింద సేద తీరుతున్న మేకలు

